ప్రజలకు సేవలు అందించినప్పుడే గుర్తింపు

హిమాయత్ నగర్,ఏప్రిల్ 23: ప్రజలకు సంతృప్తికరమైన సేవలందించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని ఈడబ్ల్యూఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు తాడిశెట్టి పశుపతి అన్నారు.అగ్రవర్ణ పేదలు ఈడబ్ల్యూఎస్‌కు చెందిన అభ్యర్థులు ఉన్నతమైన ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.బుధవారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 2024 సంవత్సరానికి నిర్వహించిన యూపీ ఎస్సీ ఫలితాల్లో 1009 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికకాగా ఇందుల్లో 109 మంది ఈ డబ్ల్యూ ఎస్ అభ్యర్థులు ఉండటం సంతోషకర మని తెలిపారు. ఈ సమా వేశంలో అసోసియేషన్ నేతలు తాడిశెట్టి ప్రతిమ, కర్ర రాకేష్, తిరుపతయ్య, పి.శ్రీనివాస్, ప్రవీణ, వైష్ణవి,పూజరాజ్, సముద్రాల రమేష్ పాల్గొన్నారు.

నేడు భూభారతిపై అవగాహన సదస్సు

మణికొండ, ఏప్రిల్ 23 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి రెవెన్యూ చట్టంపై నేడు రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపురం గ్రామంలోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాశ్‌గౌడ్ హాజరై చట్టంపై అవగాహన అంశాలను ప్రజలతో చర్చిస్తారని తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు ఖానాపురం రైతు వేదిక వద్ద నిర్వహించే ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు, ప్రజలు హాజరుకావాలని గండిపేట తాసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫీజును ఈనెల 26లోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 29వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలన్నారు.

పనుల కన్నా... పన్నులే అధికం

- సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం
- గుడ్ మార్నింగ్ మణికొండ ప్రజాభిప్రాయ సేకరణలో కాలనీవాసుల ఆరోపణ

మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న 'గుడ్ మార్నింగ్ మణికొండ' పేరిట ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ బుధవారం శ్రీరామ్‌నగర్ సెక్రటేరియట్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు ప్రధానంగా కాలనీలో నెలకొంటున్న సమస్యలపై నాయకులతో వారు వెల్లడించారు. – మణికొండ, ఏప్రిల్ 23 :

మణికొండ మున్సిపాలిటీ శ్రీరామ్‌నగర్ కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రధాన సమస్యలు

- పందెంవాగు నాలా చెత్తాచెదారంతో మురికి నీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో, పరిశుభ్రత పూర్తిగా కరువై నీరు నిలువ ఉండడం వలన భరించలేని కంపు వాసనతో పాటు దోమల బెడదతో బాధపడుతున్నారని తెలిపారు.
- వీధి శునకాలు ఎక్కువగా ఉన్న కారణంగా వీటికి వ్యాక్సినేషన్, పునరుత్పత్తి జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.
- కొత్తగా రోడ్డు వేసిన ప్రాంతంలో కనీస సాంకేతిక పద్ధతులు అవలంభించని కారణంగా డ్రైనేజీ మ్యాన్ హోల్స్ గుంతలుగా ఏర్పడడం జరిగిందని తెలిపారు.
- వీధి దీపాలు తరచూ పాడై పోతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఇంటి పన్ను వసూలు చేసేటప్పుడు జీహెచ్ఎంసీ కన్నా మూడింతలు ఎక్కువ వసూలు చేస్తున్నారు.
- ప్రజా సౌకర్యాలకు వచ్చేటప్పుడు జవాబుదారీతనం కొరవడిందని పలువురు మండిపడ్డారు. స్థానికుల సమస్యలు విన్న బీఆర్ఎస్ నాయకులు సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులతో సమావేశమై పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, నాయకులు అందె లక్ష్మణ్ రావు, బుద్దోలు బాబు, మాల్యాద్రి నాయుడు, ఉపేంద్ర నారెడ్డి , బిట్లుగా రాజు, శ్రీనివాస్ చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్ యాలాల, జై రామ్, సుమనళిని, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది గంటల పనిదినాన్ని అమలు చేయాలి

కాటేదాన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 23: ప్రతి కార్మికుడు ఉద్యమ బాటలో నడిచినప్పుడే తమ హక్కులను సాధించుకోగలుగుతారని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే పోస్టర్‌ను బుధవారం కాటేదాన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 1న మేడేను పురస్కరించుకొని ప్రతి డివిజన్ అడ్డాల వద్ద సీఐటీయూ జెండాలను ఎగరవేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పనిదినాన్ని అమలు చేయకుండా 12 గంటలు యజమానులకు అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చిందన్నారు. కనీస వేతనం రూ.26 వేలు సుప్రీంకోర్టు తీర్పిస్తే కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. మే 20న దేశవ్యాప్తంగా సమ్మె చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కాటేదాన్ క్లస్టర్ పారిశ్రామిక కోశాధికారి పి.సి.కె.భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బజ్జలకూర స్వామి, రమేష్, శివ, రాంచందర్, చంద్రకళ, శైలజ, లక్ష్మమ్మ, రమా, ఉమా, వేణు, ప్రమీల, అశోక్, యాదమ్మ పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడి అరెస్ట్

బంజారాహిల్స్,ఏప్రిల్ 23: తాళం వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. వివరాలకు వెళ్తే.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొల్లిపాకల మణికంఠ అలియాస్ మణి అలియాస్ నాని(21) రాజ్‌భవన్, ఎంఎస్ మక్తలో నివాసం ఉంటూ క్యాటరింగ్ వర్క్ చేస్తుంటాడు. కొంతకాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసగా మారిన మణికంఠ బస్తీల్లో తాళం వేసిన ఇండ్లలో చోరీలకు పాల్పడడం ప్రారంభించారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసుఫ్‌గూడ పరిసర ప్రాంతాల్లో పలు ఇండ్లలో చోరీ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని బుధవారం జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మణికంఠ వద్ద నుంచి 4 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అతడిపై గతంలో కూడా ఏడు కేసులు ఉన్నాయని విచారణలో తేలింది. నిందితుడి వద్ద నుంచి బంగారం కొనుగోలు చేసిన కొత్తపేట ప్రాంతానికి చెందిన అనిల్ కుమార్‌ను సైతం పోలీసులు అరెస్ట్ చేశారు.

రాజేంద్రనగర్ గ్రంథాలయంలో పుస్తకాలను ప్రదర్శిస్తున్న పాఠకులు

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో విద్యార్థులు

'గ్రంథాలయాలను కాపాడుకోవాలి'

బండ్లగూడ, ఏప్రిల్ 23: ఉన్నతమైన విద్యను అందించే గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ శాఖ గ్రంథాలయంలో ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ఆయన స్థానికులతో కలిసి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పుస్తకాల సమూహమే గ్రంథాలయం ఈ గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం ఉపయోగపడే 90 నూతన పుస్తకాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఉపాధ్యక్షుడు ఉమ్మారెడ్డి, రఘు, శ్రీమతి ఝాన్సీ, జీపీరెడ్డి, బ్యాంకు అధికారి, విశ్రాంతి రక్షణ అధికారి వెంకటేశ్వర రావు, రాజేంద్రనగర్ గ్రంథాలయం ఇన్‌చార్జి పచ్చ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

హిమాయత్ నగర్: పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని,జ్ఞాన సముపార్జనకు పుస్తకాలు ఎంతో దోహద పడతాయని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ చైర్‌పర్సన్ మణికొండ ప్రార్థన అన్నారు. హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఆవరణంలో పుస్తకాల ప్రపంచం అనే థీమ్ ప్రపంచ పుస్తక దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పుస్తక పఠనంను విద్యార్థులు అలవాటు చేసుకోవాలని సూచించారు. స్కూల్ ను గ్రంథాలయంగా తీర్చిదిద్ది పుస్తకాల స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, ప్రిన్సిపాల్ రేఖారావు పాల్గొన్నారు.

వరంగల్ సభను జయప్రదం చేయండి

బీఎస్ మక్తాలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణమ్మ

ఖైరతాబాద్, ఏప్రిల్ 23 : వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాణమ్మ కోరారు. బుధవారం బీఎస్‌మక్తాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఇంటర్మీడియేట్‌లో విద్యార్థులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు.ఫలితంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇంటర్మీడియేట్‌లో జరిగిన తప్పులను సరిదిద్ది విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

ఎమ్మెల్యే తలసాని ప్రత్యేక పూజలు

పంజాగుట్ట కుమ్మరిబస్తీలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆయన తనయుడు, బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేటర్ మహేశ్ యాదవ్, బి. గోపాల్ యాదవ్, రాజా, సత్యం తదితరులు ఉన్నారు.
– ఖైరతాబాద్, ఏప్రిల్ 23

పెండింగ్‌లో ఉన్న కార్మికల వేతనాలు చెల్లించాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 23: కార్మికుల సమస్యల పరిష్కారంలో సీఐటీయూ ముందుండి పోరాడుతుందని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ అన్నారు. కాటేదాన్ ఇండస్ట్రీ ఐలా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాటేదాన్ ఇండస్ట్రీయల్ కమిషనర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మికులు పని చేస్తున్నారని శానిటేషన్ ఇండస్ట్రీయల్ ఐలా కార్మికులకు రెండు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదన్నారు. కార్మికులకు వేతనాలను చెల్లించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిబ్బందికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కాటేదాన్ ఇండస్ట్రీయల్ ఏరియా కన్వీనర్ పి.సి.కె.భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య, ఆర్.రమేష్, కార్మికులు బాబు, చంద్రకళ, రామచందర్, శైలజ, లక్ష్మమ్మ, రమ, ఉమా, వేణు, ప్రమీ ల, అశోక్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లచట్టాలను రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

శంషాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు ఎండీ యూసుఫ్,తదితరులు

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 23 :కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటలు ఆపేదిలేదని ఏఐటీయూసీ జాతీయ నాయకుడు ఎండీ యూసుఫ్ హెచ్చరించారు. బుధవారం శంషాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్లచట్టాలను రద్దు చేసే వరకు కార్మికుల పక్షాన పోరటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. దేశంలోని పేదవర్గాలకు దోచుకొని సంపన్న వర్గాలకు కట్టబెడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి వాటిని రద్దు చేసే విధంగా ఏఐటీయూసీ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. జీఎస్టీ పేరుతో అన్ని వర్గాలను దోచుకొని కేవలం పెట్టుబడిదారులకు అండగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాటు మే 20న కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు బాలరాజు,నర్సింహ, పానుగంటి పర్వతాలు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా మోటె నర్సింహ,అధ్యక్షుడిగా మారగోని ప్రవీణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గన్నారపు రమేష్,ప్రధాన కార్యదర్శిగా పల్లా దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆకుల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,సహాయ కార్యదర్శులుగా కే యాదగిరి, ఎస్ మల్లేష్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా నర్రగిరి, అన్నేపు ప్రభులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఆమెకు 26...అతడికి 23

వెంగళరావునగర్, ఏప్రిల్ 23 : ఆమెకు 26..అతడికి 23 ఏండ్లు..సోషల్ మీడియా ద్వారా పరిచయమైన యువతికి మాయమాటలు చెప్పి ఆమె మనస్సుకు దగ్గరయ్యాడు. పెండ్లి చేసుకుంటా అని నమ్మించి చివరకు పెండ్లి చేసుకోకుండా ముఖం చాటేశాడు. మోసపోయిన ఆ బాధిత యువతి పోలీసులకు ఎస్. ఆర్ నగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం ఏపీకి చెందిన యువతి (26)కు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎస్.ఆర్. నగర్‌లో నివాసం ఉండే ఒంగోలు సమీపంలోని రాజంపల్లి గ్రామానికి చెందిన దార్లా మురళి (23) పరిచయమయ్యాడు. ఎస్.ఆర్.నగర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాల్లో పీఈటీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఏడాది క్రితం సోషల్ మీడియాలో పరిచయమైన తనకంటే వయస్సులో మూడేండ్ల పెద్దదైన యువతిని ప్రేమ పేరుతో దగ్గరై పెండ్లి చేసుకుంటానని ఆమెతో నమ్మబలికించాడు.అతడిని నమ్మి తన సర్వస్వాన్ని అప్పగించింది. పెండ్లి చేసుకోవాలని ప్రియుడిని బతిమిలాడినా అతను ససేమిరా అంటూ నిరాకరించాడు.

దీంతో బాధిత యువతి ఎస్. ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జీరో ఎఫ్ఐఆర్ కేసుగా నమో దు చేసి సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోకి వచ్చే సనత్‌నగర్ పోలీసుస్టేషన్ కు కేసు బదిలీ చేశారు. తదుపరి సనత్ నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నీటి సంపులో పడి భక్తుడు మృతి

వెంగళరావునగర్, ఏప్రిల్ 23 : దేవాలయానికి కుటుంబ సమేతంగా వచ్చిన ఓ భక్తుడు ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందిన ఘటన బుధవారం సాయంత్రం జరిగింది. ఎస్ .ఆర్ . నగర్ పోలీసుల కథనం ప్రకారం కాచిగూడకు చెందిన ప్రూట్‌షాపు నిర్వాహకుడు బి.బాలాజీ (48) తమ కుటుంబ సమేతంగా బల్కంపేట్ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయానికి సాయం త్రం 4 గంటలకు వచ్చారు. తన సెల్‌ఫోన్ నీటి సంపులో పడిపోయిందని అక్కడ కొబ్బరికాయలు కొట్టే సిబ్బందిని అడిగాడు. వారు సమాధానం చెప్పకపోవడంతో బాలాజీనే స్వయంగా నీటి సంపులో పడిన సెల్‌ఫోన్ తీసేందుకు యత్నించి అందులో పడి పోయాడు. అయితే బాలాజీ ఎంత సేపటికీ బయటకు రాక పోవడంతో అక్కడి సిబ్బంది నిచ్చెన సాయంతో లోపల పడిపోయిన అతడిని బయటకు తీసి దవాఖానకు తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కుమారుడు అభిషేక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

ఎర్రమంజిల్ రోడ్డులో రోడ్డుపై వంగిన చెట్లు

ఆనంద్‌నగర్‌కాలనీలో కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్లు

కూలితే గాని.. స్పందించరా..!

గాలి వాన బీభత్సానికి ఇటీవల నగరంలోని అనేక చెట్లు నేలకూలాయి. ఫలితంగా ఆస్తులు సైతం ధ్వంసమయ్యాయి. కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్లను తొలగించాల్సిన జీహెచ్ఎంసీ కేవలం వర్షాలు కురిసినప్పుడే స్పందిస్తుండడంతో ప్రజలకు ప్రమాదకరంగా పరిణమించాయి. ఎర్రమంజిల్ రోడ్డులో ఫుట్‌పాత్‌లపై చెట్లు పూర్తిగా వంగి పడిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఆనంద్‌నగర్ కాలనీలో సైతం ఇలాంటి పరిస్థితే నెలకొంది. ఈదురుగాలులతో కూడిన వర్షాలు వస్తే అవి కూలిపోయే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోవడంపై పలువురు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలని కోరుతున్నారు.
– ఖైరతాబాద్, ఏప్రిల్ 23 :

సమాజ నిర్మాణంలో న్యాయవాదుల పాత్ర కీలకం

హిమాయత్ నగర్,ఏప్రిల్ 23: సమాజ నిర్మాణంలో న్యాయ వాదుల పాత్ర కీలకమని దక్షిణ భారతదేశ సంఘటన ప్రతినిధి శివ కుమార్, ఓయూ లా కాలేజీ ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ రాం ప్రసాద్, కేశవ మెమోరియల్ లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి అన్నారు. ఏబీవీపీ గ్రేటర్ హైద రాబాద్ లా ఫోరం ఆధ్వర్యంలో నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరిగిన మూట్ కోర్టు కాంపిటీషన్ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయస్థానాలు సమాజంలో ఎలాంటి హింసకు చోటు లేకుండా సమ సమాజ శ్రేయస్సు కోసం స్థాపించబడ్డాయని తెలిపారు. కేసుల అంశాలను కోర్టులో ఎలా వాదించాలో ఈ మూట్ కోర్టుతో లా విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందన్నారు. కోర్టు వెలుపల ఎలా మాట్లాడాలి.. కోర్టులో వేసిన కేసుని ఎలా పరిశీలించాలి.. సెక్షన్లు, ఆర్టికల్స్ ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై సమగ్రంగా వివరించారు. ఈ సదస్సులో సీనియర్ న్యాయవాదులు శ్రీరామ చంద్రరావు, ప్రభాకర్ రెడ్డి,ఫోరం అధ్యక్షురాలు మాలోబి కా, ప్రధాన కార్యదర్శి పృథ్వీతేజ పాల్గొన్నారు.

నారాయణగూడ లోని కేశవ్ మెమోరియల్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న రాంప్రసాద్

ఫైనాన్స్ బకాయిన్న ఆటోను విక్రయించారంటూ ఫిర్యాదు

ఖైరతాబాద్, ఏప్రిల్ 23 : ఫైనాన్స్ బకాయి ఉన్న ఆటోను విక్రయించి మోసం చేశారంటూ బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. ఖైరతాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. .రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం సులేమాన్ నగర్‌కు చెందిన వసీ అహ్మద్ 2022లో సెకండ్ హ్యాండ్ ఆటో కోసం ఖైరతాబాద్ వాసవీ సేవా కేంద్రం సమీపంలో ఉన్న ఐక్యూఎస్ ఆటో కన్సల్టెన్సీ నిర్వాహకులు మహ్మద్ నవీద్ ఖాన్, మహ్మద్ ఫారూఖ్ సిద్ధిఖీలను సంప్రదించాడు. రూ.3లక్షలకు ఆటోను కొనుగోలు చేసేందకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. 2019 మోడల్ ఆటో కోసం తొలుత రూ.1.50లక్షలు చెల్లించి రశీదు తీసుకున్నాడు. మరో పది రోజుల తర్వాత మరో రూ.1.50లక్షలు చెల్లించి ఆటోను తీసుకున్నాడు. అయితే రెండో సారి చెల్లించినప్పుడు ఎలాంటి రశీదు కాని ఇవ్వకపోగా, బదిలీ పత్రాలు సైతం అందజేయలేదు. ఇదిలా ఉండగా, అదే కన్సల్టెన్సీలో 2023 జూన్ 24న మరో ఆటోను ఇదే పద్ధతిలో కొనుగోలు చేశాడు. కాగా, గత ఏడాది మార్చిలో ఖైరతాబాద్‌కు చెందిన యష్ ఆటో ఫైనాన్స్ వారు ఆటోకు పాత బకాయిలున్నాయంటూ ఒక ఆటోను తీసుకెళ్లగా, మరో ఆటోను అత్తాపూర్‌కు చెందిన ఆటో ఫైనాన్స్ కంపెనీ వారు సీజ్ చేశారు. ఈ విషయంపై కన్సల్టెన్సీ నిర్వాహకులను ప్రశ్నిస్తే రేపు, మాపు అంటూ దాటవేస్తుండడంతో ఫైనాన్స్ వారికి బకాయిలు పడ్డ ఆటోలను అంటగట్టాడని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉగ్రవాదుల దాడికి నిరసనగా.. కొవ్వొత్తుల ర్యాలీ

మైలార్‌దేవ్‌పల్లి: కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ: అల్కాపూర్ టౌన్‌షిప్ శివాజీ చౌక్ వద్ద ..

హిమాయత్‌నగర్: ఐప్సో రాష్ట్ర కార్యాలయంలో..

బైక్‌లో పెట్రోల్ చోరీ..

వెంగళరావునగర్, ఏప్రిల్ 23 : హాస్టల్ ముందు పార్కింగ్ చేసి ఉన్న బైక్‌లోని పెట్రోల్‌ను దొంగలు చోరీ చేయడాన్ని గమనించిన వాహనదారుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్.ఆర్.నగర్ పోలీసుల కథనం ప్రకారం బాపునగర్ ఆర్.ఆర్.డీలక్స్ బాయ్స్ హాస్టల్లో కోర బండి సంజయ్ (24) నివాసం ఉంటున్నాడు. మంగళవారం రాత్రి తన బైక్‌ను హాస్టల్ ముందు పార్కింగ్ చేసి రూమ్‌కు వెళ్లాడు. తెల్లవారు జామున బాత్‌రూమ్‌కు వెళ్లేందుకు బయటకు వచ్చి.. వరండాలో నిలబడి కిందకు చూస్తుండగా బైక్‌లోని పెట్రోల్‌ను దొంగలు కాజేస్తుండటాన్ని గమనించి బిగ్గరగా అరవడంతో దొంగలు పారిపోయారు. బాధితుడు సంజయ్ ఎస్.ఆర్